# * వీచిలో *

శ్రీ కోటమర్తి వెంకటరమణమూర్తి

●

సాయంత్రం; సంధ్యాకాంతులు. సాగరతరంగాలపై—లలితనృత్యం చేస్తూంటే—సువర్ణచ్ఛాయలు; వాటి యదార్థ ఆదిఖ్యతని నిరూపించుకుంటున్నాయి!—

ప్రశాంత మరీచులు—ప్రకృతి పురుషుడి కల్పత్యాత నెరపడానికి; సముద్రతరంగాల—తుహినముత్యాల్ని; రసమయ హృదయులు మీద రాలుస్తున్నాయి!—

భారతహృదయాల్ని; మాపవిత్ర—భారతీయ స్వచ్ఛందతలోని; నిర్మలత్వం—మీకు శాంతిచేకూరుస్తుంది! రండి! అని ఆహ్వానిస్తుంది; శ్వేతసైకతం!—

అన్ని పంథాలవారూ—సైకత ఆహ్వానానికి ముగ్ధులై; ఆ ఆనంద రసమయం ఆనడాని? పాల్గొంటున్నారు—

సంతోషంలో ప్రవహించే అమృతసోనల్ని ఆసే అతిథులకి సుఖ—దుఃఖాల్ని కలిగిస్తూ; ఓముష్టిది తన దైనందిన జీవితాన్ని వెళ్లబోస్తూ—ఆకలిచిచ్చుకు యాచిస్తోంది!—

సంపన్న హృదయాలు; కేళిచేస్తున్నాయి!—యవ్వనంలో; వాళ్లొంచలేని—డబ్బుసంపాదించే ఉపాయమని;...ఉదారతలేని త్యాగిలా...—

కాముకహృదయాలు; తమ—విషయవాంఛలికి సరిపోల్చుకుంటూ;... ఆ దరిద్రమూర్తిని హృదయంలో నిలబెట్టి, కాముకజ్వాలలికి పునాది వేసి...అంతులేని—ఆశాసౌధాలు నిర్మించుకుంటూ...పైకి తమ సహాధ్యాయితలికి; ముష్టిదైనా దాని సౌజన్యం హైన్నత్వంలోంచి తొంగిచూస్తూంది! అంటూ హావ—భావాల్ని ప్రకటిస్తున్నాయి!!!—.

భారతహృదయాలు; తమ కష్టభరాలసంతో సరిపోల్చుకుంటూ...వైరాగ్యప్రవృత్తిని అన్వయానికి వెతుక్కుంటూ—అసమర్థతని...విచారరేఖల్లోంచి పెదాలు విరుస్తూ! సూచిస్తున్నాయి...—.

అన్నీవుండి! అకలి చల్లార్చని...ఆ విశాలయడారిలో తన ఆకలితృష్ణతీరే ఉపాయం కనుపించని—ఆ నికృష్టబికారిమూర్తి...నిరాశా హృదయంతో—భౌతికభార హృదయాన్ని యీడ్చుకుంటూ శాంతి మందిరంకోసం అన్వేషిస్తూంది...—.

ఆకలిజ్వాలలికి ఎదురీదే...ఆ అనాధజీవికి—విహారమరీచులకోసంవస్తూన్న...భారత ధనిక కుటుంబం కనుపించి...తన ఆరాజ్యోతినికి... కొడికొట్టింది—

ఈరోజుకి తన యాతనా సమస్యలో తుదిఘట్టమొచ్చి ఆకలిచిచ్చు ఆరిపోతుందని ఆశించింది...—.

...? పిల్లలుగల కుటుంబం! కష్ట సుఖాలు తెలుసుంటాయని...వూహ—

వూహల్లో వూహలు బయలుదేరి... జిజ్ఞాసకిగురిచేసింది—.

"డబ్బున్న కామందు... ఏమిస్తాడో –???ఏంవిందాం...???ఛా...యీ ఒక రోజు తోటీ బతుకు తెల్లారిందా;... శేషో...??? దేముడున్నాడు...!!! ఈవాళే పండుగ!!!

వూహావాహినిలో కొట్టుకుంటున్న ...నిర్భాగ్యురాలికి...తన కర్తవ్యం... స్ఫురణకొచ్చింది—.

"బాబూ? తిండి లేదు ఆకలి అంటూ చెయ్యిజూచింది—.

"పో...పో...ఎక్కడికొచ్చినా వదలరు. ముష్టి వెధవలు! అన్నాడు ఆదాత.

పీడించే ఆకలిచిచ్చు విడువకంటా వెన్నాడించింది. ఆ కుటుంబముతో...—.

...పో తా వా...పోవా? ముష్టి ముండా...!!!అంటూ విదిలించాడు!—విసుగులో; చేతిజత్తంతో...—.

ప్రహారం తప్పించుకోడంలో... ఒక సైనికశకటం, ఆహ్వానించింది...ఆ అభాగ్యజీవిని...—.

క్షణకాలంలో ముష్టిదాని భౌతిక దేహం; రుధిరస్రవంతిలో జలక్రీడ ఆడుతోంది! అమరత్వంతో...—

అమరత్వం ప్రసాదించిన సైనిక శకటం...మరికొంచెం జోరుతో పరుగెత్తింది...—.





ఆమె సంతానవతి
సౌభాగ్యవతి
పండిత డి. గోపాలాచార్యులవారి
ఆయుర్వేద
(గర్భాశయరోగనివారిణి)
స్త్రీలకు నిరంతరము కలుగు
ఋతు దోషములను పోగొట్టి
సత్సంతానము కలుగజేయును.
ఆయుర్వేదాశ్రమము
త్యాగరాయనగర్ :: మద్రాసు.

భారత ధనికకుటుంబం... భావ్యం కాదనిగ మోసు? మరోదారంటపోతూంది ఇప్పుడు—

కాని సానుభూతి చూపేదెవరు??? ఆ బీచిలో!—.

బానిస ప్రజల అనాదరణ కేళికల్లో... దరిద్ర జీవుల రుధిర తర్పణ యిది యెన్నోదో...???—.

*(సైనికశకటం) మిలట్రీలారీ.

గాజుగుడ్డు

రామారావు:—"వెంకయ్యగొప్ప కోపిష్టిలా వున్నాడు"

కృష్ణారావు:—"నీకేలా తెలిసింది?"

రామారావు:—"అతని కళ్లుచూస్తేనే తెలుస్తుంది. పొద్దున్న నావైపు కుడికన్నుతో గుడ్డియైనా తిప్పకుండాచూస్తే నాకు చాలా భయంవేసింది"

కృష్ణారావు:—"కుడికన్నది గాజుగుడ్డు. నిజం గుడ్డుకాదురా!

దంతుర్తి రామచంద్రరావు, విజయనగరం.


అద్భుత తమిళ పౌరాణిక చిత్రము

కె. ఎల్. వి. వసంత, మాలతి, హొన్నప్ప భాగవతార్ నటించిన

సుభద్రా పరిణయము

(తమిళం)

చమ్రియావారి ఉగాది కానుక



| | |
|---|---|
| బెజవాడ | ....శ్రీ మారుతి |
| రాజమంద్రి | ....శ్రీ కృష్ణా |
| చిత్తూరు | ....శ్రీ గురునాధ్ |
| సికింద్రాబాద్ | ....శ్రీ విష్ణుటూరింగ్ |
| ఏలూరు | ....శ్రీ కేసరి |

194 వ సం॥పు ఉత్తమ చిత్రం

*Disiributors For Andhra Ceded, Nizams:*

**CHAMRIA TALKIE DISTRIBUTORS**

MADRAS :: BEZWADA :: GUNTAKAL :: SECUNDERABAD


Edited and Published by A. N. Raghavachar, No. 32, Krishnappa Naick Tank St. G. T. Madras.
Printed by V. Kuppuswamy Chetty at Bharatamata Press 39, Anderson Sireet, G. T,. Madras.